క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ విజయలక్ష్మి

హుజూర్‌నగర్ : పట్టణంలోని దాతల సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్ సభ్యులు ప్రారంభించారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని పులిహోర, చెక్కర పొంగలిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ ఆర్.విజయలక్ష్మి, బి.కృష్ణ, వి.శబరి, లోకేష్, వాసవీ క్లబ్ అధ్యక్షుడు కె.పాపారావు, ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, కోశాధికారి వి.వెంకటేశ్వర్లు, వాసవీ వనితా క్లబ్ అధ్యక్షుడు పి.ఝాన్సీరాణి, ప్రధాన కార్యదర్శి టి.ప్రవళిక, పి.నరసింహారావు, జి.ప్రభాకర్, డి.నాగేశ్వరావు, నరసింహారావు, తన్నీరు మల్లికార్జునరావు, కోతి సంపత్‌రెడ్డి, వెంకయ్య, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న దాత నాగేశ్వరరావు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా నిర్మిస్తున్న కల్యాణ మండపం నిర్మాణానికి ఆదివారం మిర్యాలగూడకు చెందిన వేముల నాగేశ్వరరావు రూ.లక్ష, కొండా సురేష్‌గుప్త రూ.10,116లు విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ భవురిశెట్టి వెంకటరత్నంకు అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు దాతలను అభినందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొండా వెంకటసత్యనారాయణగుప్త, కమిటీ సభ్యుడు వందనపు సూరిబాబు, గజ్జి అప్పారావు పాల్గొన్నారు.

గ్రూప్-1 ర్యాంకర్లకు సన్మానం



ర్యాంకర్లను సన్మానిస్తున్న మాజీ ఎంపీటీసీ లక్ష్మీశంభిరెడ్డి దంపతులు

గరిడేపల్లి : పెన్‌పహాడ్ మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన శ్రీరామ్ మధు, శ్రీరామ్ నవీన్ అన్నదమ్ములు ఇటీవల వెలువడిన గ్రూప్-1 ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా వారిని గరిడేపల్లి మండలంలోని పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వీరంరెడ్డి లక్ష్మీశంభిరెడ్డి దంపతులు ఆదివారం వారి స్వగ్రామానికి వెళ్లి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హోలి, కామదహనం



బీల్యానాయక్‌తండాలో కామదహనం చేస్తున్న గిరిజనులు

మఠంపల్లి : మండలంలోని ఉమ్మడి బీల్యానాయక్‌తండాలో ఆదివారం హోలి వేడుకలతో పాటు కామదహనం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీల్యానాయక్‌తండా పరిధిలోని పలు గిరిజన తండాలకు చెందిన యువకులు కామదహనం కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో తండాకు చెందిన గిరిజన పెద్దలు, యువతీ, యువకులు, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

పందులను చోరీ చేస్తున్నారని రెండువర్గాల మధ్య ఘర్షణ

కోదాడరూరల్ : తమకు చెందిన పందులను ఇతరులు చోరీ చేసి విక్రయిస్తున్నారని రెండు వర్గాలకు చెందిన వ్యక్తులు నడిరోడ్డుపై ఘర్షణకు దిగారు. ఈ సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం.. పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన ఓ వర్గం వారి పందులను మరోవర్గానికి చెందిన వారు పట్టి విక్రయిస్తున్నారనే అనుమానంతో మూడు రోజులు కిందట పట్టణంలోని ఖమ్మంరోడ్‌లో నడిరోడ్డుపై గొడవకుదిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఓ వర్గానికి చెందిన వ్యక్తిని కూడా కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించగా అతడు వారి నుంచి తప్పించుకున్నాడు. ఈ క్రమంలో రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతరం ఇరువర్గాలకు చెందిన వారు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఇరువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని కొందరు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్‌గా మారింది.

నిరుపయోగంగా బస్‌షెల్టర్లు

- ప్రయాణికులు బస్సు ఎక్కేది ఒక చోట.. షెల్టర్లు మరో చోట ఏర్పాటు
- మండుటెండలో రోడ్డుపైనే ప్రయాణికుల పడిగాపులు

మునగాల : 65వ నంబర్ జాతీయ రహదారిని నాలుగులేన్లుగా నిర్మాణం చేసే సమయంలో సంబంధిత జీఎమ్మార్ సంస్థ జాతీయ రహదారిపై మండలంలోని పలు గ్రామాల్లో నిర్మించిన బస్‌షెల్టర్లు నేడు నిరుపయోగంగా మారాయి. ఈ షెల్టర్లు అసాంఘిక కార్యకలాపాలకు, బాటసారులకు అడ్డాగా మారాయి. జాతీయరహదారిపై ఉన్న గ్రామాలకు చెందిన ప్రజలు సూర్యాపేట, కోదాడ, హైదరాబాద్ వంటి పట్టణాలకు వెళ్లాలంటే రహదారిపై ఉన్న బడ్డీకొట్లు, దుకాణాల ముందు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. ఎండలో, వానలో సైతం రోడ్డు పక్కనే నిలుచుని బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తుంది. కనీసం కూర్చునేందుకు బల్లాలు కూడా లేకపోవడతో మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారిపై నిల్చున్న ప్రయాణికులు తరచూ ప్రమాదాల బారిన పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. జాతీయ రహదారిపై మునగాల, మొద్దులచెరువు, మాధవరం, ఆకపాముల గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో ప్రయాణికులు బస్సులు ఎక్కే, దిగే స్థలాలలో జీఎమ్మార్ సంస్థ బస్‌షెల్టర్లు నిర్మించకపోవడంతో అవి గత పదేళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయి. ముఖ్యంగా మండల కేంద్రంలోని గణపవరం క్రాస్‌రోడ్డు, సివిల్ ఆసుపత్రి వద్ద నిత్యం రెండు, మూడు వందల మంది బస్సుల కోసం ఎదురుచూస్తుంటారు. కాని అక్కడ వారికి నిల్వనీడ లేక రోడ్డుమీదనే నిలడాల్సి వస్తుందని పలువురు మహిళలు, విద్యార్థినులు వాపోతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికార యంత్రాంగం స్పందించి ప్రయాణికులకు అనువైన చోట బస్‌షెల్టర్లు ఏర్పాటు చేయాలని పలు గ్రామాలకు చెందిన ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



మునగాలలో గణపరం క్రాస్‌రోడ్డులో బస్సు కోసం ఎదురుచూస్తున్న మహిళలు



మునగాల సివిల్ ఆసుపత్రి ఎదురుగా నిరుపయోగంగా ఉన్న బస్‌షెల్టర్

బస్‌షెల్టర్లు వినియోగంలోకి తీసుకురావాలి



జాతీయ రహదారిపై జీఎమ్మార్ సంస్థ నిర్మించిన బస్‌షెల్టర్లు నిరుపయోగంగా ఉన్నాయి. ఇవి ఉపయోగంలోకి రావాలంటే ఆర్టీసీ బస్సులను బస్‌షెల్టర్ల ఎదుట నిలిపితే ప్రయాణికులు వాటిని వినియోగించుకుంటారు. అంతే కాకుండా నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలలో మాత్రమే సంబంధిత అధికారులు బస్‌షెల్టర్లు ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

– తురక గురవయ్య, మునగాల

ప్రజలకు మెరుగైన సేవలందించాలి



బ్యాంకు శాఖను ప్రారంభిస్తున్న డాక్టర్ సుబ్బారావు తదితరులు

కోదాడరూరల్ : నూతనంగా ఏర్పాటు చేస్తున్న సహకార సంఘం బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలందించాలని పట్టణ ప్రముఖ వైద్యుడు జాస్తీ సుబ్బారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన గాయత్రి సహకార బ్యాంకు 61శాఖను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్పొరేట్ బ్యాంకు దీటుగా ప్రజలకు రుణాలు అందజేస్తూ వారి వ్యాపారాలకు, రైతులుకు తోడ్పాటు అందజేయాలన్నారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు టి.వెంకటేశ్వరరావు, వర్తక సంఘం అధ్యక్షుడు మేళ్లచెరువు కిషోర్, మందాడి పాపిరెడ్డి, బ్యాంకు విజయవాడ రీజినల్ హెడ్ కోట శ్రీనివాసులు, బ్రాంచ్ హెడ్ బండారు రఘుపవన్, ముత్యాల లక్ష్మణ్‌రెడ్డి, ఎం.సౌజన్య, రాజిరెడ్డి, సత్యం, అశోక్ తదితరులు ఉన్నారు.

రైతుల సమస్యలపై సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తాం



కంబాల శ్రీనివాస్

హుజూర్‌నగర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకునేంతవరకు రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాల్గొవ సారి ఎన్నికైన శ్రీనివాస్‌ను ఆదివారం పట్టణంలో సీపీఐ నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతు సమస్యలపై పోరాటంలో రైతు సంఘానిది క్రియాశీలక పాత్ర అని అన్నారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘ రాష్ట్ర నాయకుడు కొప్పోజు సూర్యనారాయణ, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, యల్లావుల ఉమ, జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలి



హుజూర్‌నగర్ : పట్టణంలో సమస్యలపై సర్వే చేస్తున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలో అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఐదో వార్డులో సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట యాత్రలో భాగంగా ప్రజల సమస్యలపై సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వార్డులో భగీరథ నీరు సైతం రావట్లేదని, వీధిలైట్లు లేవన్నారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేవనే విషయం తమ సర్వే బృందం దృష్టికి వచ్చిందన్నారు. ప్రధానంగా సబ్ జైల్ నుంచి వచ్చే మురుగునీటితో ఆ ప్రాంతంలో తీవ్ర దుర్గంధం వస్తుందని, ప్రజలు ఇళ్ల ముందు కూర్చునే పరిస్థితి కూడా లేదన్నారు. ఈ సమస్యలను అధికారులు పరిశీలించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దుగ్గి బ్రహ్మం, వీరయ్య, వీరమల్లు, వెంకన్న, వీరస్వామి, త్రివేణి, వెంకటి, వెంకన్న, అక్కమ్మ, సుభద్ర, ముట్టమ్మ, ప్రియాంక, సావిత్రి, ఝాన్సీ, గోనెల వెంకటమ్మ, విజయ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి



హుజూర్‌నగర్‌రూరల్ : గోపాలపురంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని గోపాలపురంలో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా పేదల తలరాతలు మాత్రం మారడం లేదని, ఏళ్లు గడుస్తున్నా పేదలు గుడిసెల్లో పట్టాలు కప్పుకుని జీవిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. సర్పంచుల పదవీకాలం పూర్తయి ఏడాది దాటినా ప్రజాపాలన పేరుతో అధికారులకు బాధ్యతల అప్పగిస్తే కనీసం గ్రామాలను తొంగిచూసినా దాఖలాలు లేవన్నారు. గ్రామాల్లో వీధిలైట్లు వేయడానికి సైతం నిధులు లేవని అధికారులు చేతులెత్తేస్తున్నారని, ఆయా గ్రామాలలో తాగునీటి సమస్యలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామాల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ కార్యదర్శి సిద్దేల వెంకటయ్య, సీనియర్ నాయకులు చీకూరి తిరుపతయ్య, మండల కమిటీ సభ్యులు చందాల భిక్షం, మాధవరావు, చిన్నసాయిలు, రాజాలు, వెంకన్న, సైదులు, లచ్చయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్షలు



నేరేడుచర్లలో దీక్ష చేస్తున్న నాయకులు

నేరేడుచర్ల : ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాల్గొవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బచ్చలకూరి ప్రసాద్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టంలో అమలు అయ్యేంత వరకు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నోటిఫికేషన్ వేయవద్దన్నారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలయ్యేలా ప్రభుత్వం చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్, ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి యడవల్లి చంద్రయ్య, ఇంజమూరి పున్నయ్య, ఇంజమూరి వెంకన్న, సతీష్ తదితరులున్నారు.

హుజూర్‌నగర్ : ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందిన తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం కొనసాగింది. దీక్షలో నాయకులు చింతిరాల నాగయ్య, నరేష్, ఎం.నాగరాజు మాదిగ, రవీందర్, వెంకటేశ్వర్లు, విశాఖ, ఎం.వెంకటేశ్వర్లు, ఆర్.వెంకటేశ్వర్లు, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : దీక్షలో పాల్గొన్న నాయకులు

వైభవంగా వేణుగోపాలస్వామికి చక్రస్నానం



హోమంలో పాల్గొన్న చైర్మన్ దంపతులు, సభ్యులు

కోదాడరూరల్ : మండల పరిధిలోని తొగర్రాయిలో గల శ్రీసంతాన వేణుగోపాలస్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సుదర్శన నారసింహ, మూలమంత్ర హోమాలు, మహాపూర్ణాహుతి, మహాపుష్పయాగం, స్వామివారికి గ్రామంలో ప్రవహించే అంతరగంగా వాగులో చక్రస్నానాలు వంటి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. సోమవారం జరిగే పవళింపు, ఊంజలిసేవతో ఉత్సవాలు పరిసమాప్తం కానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు సంధ్య దంపతులు, వేద పండితులు రామకృష్ణాచార్యులు, అర్చకులు విష్ణువర్ధనాచార్యులు, రాకేష్‌శర్మ, యాదా రమేష్, శ్రీనివాసరావు, నారాయణరావు, అచ్యుతరాం, సింగరయ్య, ఏడుకొండలు, ఉపేందర్, గోపిరెడ్డి, బాబు తదితరులు ఉన్నారు.

గ్రూప్ -2లో 155 ర్యాంక్ సాధించిన రాజశేఖర్‌రెడ్డి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్- 3 పరీక్షా ఫలితాల్లో చింతలపాలెం మండల కేంద్రానికి చెందిన గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి 155 ర్యాంక్ సాధించారు. ఇంతకు ముందు ప్రకటించిన గ్రూప్-2 పరీక్ష ఫలితాల్లో ఆయన 135వ ర్యాంక్ సాధించారు. 2018లో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైన ఆయన ప్రస్తుతం హైదరాబాద్‌లోని జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన ఇద్దరు తమ్ముళ్లు కూడా పోలీస్‌శాఖలో ఎస్‌ఐలుగా పనిచేస్తున్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందిస్తున్న స్నేహితులు

మఠంపల్లి : మండలంలోని వీవీహైస్కూల్‌లో 1986-87సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న తోటి మిత్రుడు జి.అప్పారావు అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆది వారం స్నేహితులు స్థానికంగా రూ.30వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, ఉపేందర్, బుచ్చయ్య, నాగేందర్‌రెడి పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు



నేరేడుచర్లలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న క్లబ్ సభ్యులు

మునగాల : భాషాప్రయుక్త రాష్ట్రాల పితామహుడు అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజలకు చిరస్మరణీయుడని అంతర్జాతీయ వాసవీక్లబ్ వైస్‌ప్రెసిడెంట్ వంగవేటి వెంకటగురుమూర్తి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కూడలిలో, ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో గల ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అమరణ నిరాహార దీక్ష చేసిన గొప్ప త్యాగశీలి అని కొనియాడారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షుడు అర్వపల్లి ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బ్రహ్మదేవర అఖిల్, వాసవీ క్లబ్ ట్రెజరర్ కందిబండ సతీష్, జోనల్ చైర్మన్ కాపర్తి మణికంఠకుమార్, ఆర్యవైశ్య పెద్దలు ప్రసాద్, గన్నవరపు వెంకన్న, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసభ మండల అధ్యక్షుడు నూనె నాగన్న, జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తం, ఎంవీ.రమణ, నాయకులు చెన్నూరు వెంకటేశ్వర్లు, గజ్జి అప్పారావు, కొండా వెంకన్న, వందనపు సూరిబాబు, దివ్వెల శ్రీను, బోనగిరి ఉపేందర్, బోనగిరి నాగేందర్, కాసాని వెంకన్న, గడ్డం మల్లేష్, వేపూరి సుధీర్, దున్నా శ్రీనివాస్, ఎండీ.రఫీ, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండల కేంద్రంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి పోటి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ జిల్లా కార్యదర్శి బిక్కుమళ్ల కృష్ణ, కోశాధికారి వెంపటి శబరినాథ్, ఆరోగ్య శిబిరాల జిల్లా ఇన్‌చార్జ్ రాచకొండ శ్రీనివాస్‌రావు, జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి ఐత సుమంత్, కోశాధికారి నకిరేకంటి వంశీ, వనితా క్లబ్ అధ్యక్షురాలు గరిణే జ్యోతి, సోమప్ప దేవాలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, ఉట్కూరి నటరాజ్, మాశెట్టి సైదయ్య, గుంటూరు శ్రీనివాస్, తదితరులున్నారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును కొనసాగించాలి

హుజూర్‌నగర్ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును కొనసాగించాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు అన్నారు. ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వి.నరసింహారావు, పి.లక్ష్మీనర్సింహారావు, శేఖర్, మట్టయ్య, రామ్మోహన్‌రావు, ప్రభాకర్, అప్పారావు, నాగేశ్వరరావు, భాస్కర్, రమేష్, అనంతరాములు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



మునగాలలో పొట్టి శ్రీరాములు జయంతిలో పాల్గొన్న వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు



నడిగూడెంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నేరేడుచర్లలో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

నేరేడుచర్ల : మండల కేంద్రంలోని నాగార్జున పాఠశాలలో 2001లో పదోతరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కొణతం నాగిరెడ్డి, అశోక్‌కుమార్, ఇస్మాయిల్, మంగారెడ్డి, స్వామి, శ్రీవల్లి, ఉషాకిరణ్ పాల్గొన్నారు.

ఘనంగా ఇఫ్తార్ విందు



ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని మర్రిగూడెం గ్రామంలో మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండీ అజ్మతుల్లా ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దొంగరి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ మచ్చా వెంకటేశ్వర్లు, పలువురు ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపనలో పాల్గొన్న కాలనీపెద్దలు

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని కొమరబండ ఎస్సీకాలనీలో మాదిగల కులదైవమైన బంగారు మైసమ్మ ఆలయ నిర్మాణానికి పెద్ద మాదిగ దేవపంగు ధనమూర్తి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ, కాలనీప్రజల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నెమ్మాది బాబు, మత్స్య సహకార సంఘ చైర్మన్ దేవపంగు వెంకటి, మాజీ చైర్మన్ చిన్న శంభయ్య, నెమ్మాది శ్రీనివాసరావు, రాములు, వెంకులు, వెంకటప్పయ్య, వెంకన్న, శ్రీను, నాగయ్య తదితరులు ఉన్నారు.

మేజర్ కాల్వలో నాచు, పూడిక తొలగింపు

నడిగూడెం : మండల పరిధిలోని శ్రీరంగాపురం నుంచి రత్నవరం మీదుగా అనంతగిరి గోల్‌తండా వరకు వెళ్లే కొత్తగూడెం మేజరు కాల్వలో ఆదివారం నీటిపారుదల శాఖ ఆధ్వర్యంగా నాచు తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ కాల్వలో పలు చోట్ల నాచు, పూడిక పేరుకుపోవడంతో అధికారులు జేసీబీ సాయంతో తొలగించే కార్యక్రమం చేపట్టారు.



రత్నవరం వద్ద కొత్తగూడెం మేజర్ కాల్వలో జేసీబీతో నాచు తొలగిస్తున్న అధికారులు

త్రైత సిద్ధాంత గ్రంథాల ప్రచారం



త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులు

హుజూర్‌నగర్ : తెలుగు వారికి మొదటి పండుగ ఉగాది అని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక కమిటీ సభ్యులు అన్నారు. ఆదివారం పట్టణంలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరస్వామి రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను కమిటీ సభ్యులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, నరసింహారావు, శివరామకృష్ణ, శైలజ, మహేష్, శ్రీనివాస్, విజయ తదితరులు పాల్గొన్నారు.